RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 250 పేజీలు : 8 వెల: రూ : 2 బుధవారం ,24 - జనవరి 2024

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకోవడం హాట్‌టాపిక్‌గా మారింది. సీఎంను కలిసిన సునీతా లక్ష్మారెడ్డి నర్సాపూర్ నుంచి, కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నుంచి, గూడెం మహిపాల్ రెడ్డి పఠాన్‌చెరు నుంచి, మాణిక్ రావు జహీరాబాద్ నుంచి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున విజయం సాధించారు. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన నలుగురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్ళిన ఎమ్మెల్యేలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సీఎం కలిసి వారంతా ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కావడం విశేషం. వీరి భేటి రాజకీయాల్లో పెద్ద దుమారమే రేగుతోంది. వీరి భేటీ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమావేశమైన వారిలో సునీతా లక్ష్మారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకురాలిగా క్రియాశీలకంగా వ్యవహారించారు. ఆమె నేతృత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు కలవడం మరింత ఆసక్తికరంగా మారింది. త్వరలోనే అసెంబ్లీ నియోజకవర్గాలపై సమీక్ష చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. ఆ మరుసటి రోజే ఈ ఎమ్మెల్యేలు ఇలా సమావేశం కావడం గమనార్హం. అందులోనూ అధిష్టానానికి సమాచారం ఇవ్వకపోడం సంచలనంగా మారింది. మరోవైపు సీఎంతో భేటీకి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. మర్యాదపూర్వకంగానే ముఖ్యమంత్రిని కలుసుకోవడం జరిగిందన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన అభివృద్ధి పనుల విషయమై మాత్రమే ముఖ్యమంత్రితో చర్చించామన్నారు. ఎమ్మెల్యేల భద్రత, ప్రోటోకాల్ సమస్యలపై సీఎంతో నలుగురం శా-సనసభ్యులం చర్చించామన్నారు. ఇంతకు మించి ఎలాంటి చర్చలు జరగలేదన్నారు. తప్పుడు ప్రచారాలను నమ్మొద్దన్న సునీతా లక్ష్మారెడ్డి, రేపు మీడియాకు క్లారిటీ ఇస్తామంటూ ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఇదిలావుంటే, సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన అనంతరం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. లండన్ వేదికగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీంతోపాటు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి చెందిన 39 ముక్కలు చేస్తామని సంలచన ప్రకటన చేశారు. ఆ పార్టీకి చెందిన 30 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలుసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది.

## జన్ నాయక్‌కు భారతరత్న

### ప్రకటించినందుకు సంతోషిస్తున్నా..





### ప్రధాని మోదీ కీలక ట్వీట్..

స్వాతంత్ర్య సమరయోధుడు, జన నాయక్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు అరుదైన గౌరవం దక్కింది. వరించింది. కర్పూరీ ఠాకూర్ శతజయంతి వేళ భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన భారత-రత్న ఇచ్చి గౌరవించింది. కర్పూరి ఠాకూర్ 1924 జనవరి 24న బిహార్‌లోని సమస్తీపూర్ జిల్లాలో జన్మించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, జన నాయక్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు అరుదైన గౌరవం దక్కింది. వరించింది. కర్పూరీ ఠాకూర్ శతజయంతి వేళ భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చి గౌరవించింది. కర్పూరి ఠాకూర్ 1924 జనవరి 24న బిహార్‌లోని సమస్తీపూర్ జిల్లాలో జన్మించారు. 1988 ఫిబ్రవరి 17న కన్నుమూశారు. జననేత 'జననాయక్'గా ప్రసిద్ధిగాంచిన కర్పూరి ఠాకూర్.. డిసెంబరు 1970 నుంచి జూన్ 1971 వరకు, డిసెంబరు 1977 నుంచి ఏప్రిల్ 1979 వరకు రెండు సార్లు బీహార్ ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. ఠాకూర్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపాధ్యాయుడిగా, రాజకీయవేత్తగా సేవలందించారు. అయితే, కర్పూరీ ఠాకూర్ శత జయంతి సందర్భంగా రాష్ట్రపతి భవన్ ఈ విషయాన్ని ప్రకటించింది. కాగా.. జన నాయక్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఆయనకు భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని నిర్ణయించినందుకు సంతోషిస్తున్నానంటూ ప్రధాని మోదీ ఈ మేరకు ఎక్స్ లో పంచుకున్నారు.

## రెడీ అవుతున్న మరో లిస్ట్..



వాస్తవ తెలంగాణ న్యూస్ : సమయం లేదు మిత్రమా.. శరణమా..! రణమా..!! ఇదొక సినిమా డైలాగ్.. కానీ, అచ్చం ఇలాంటి పరిస్థితే.. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరింత హీట్ పుట్టిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రధాన పార్టీలన్నీ స్పీడును పెంచాయి. వ్యూహ ప్రతి వ్యూహాలతో దూసుకెళ్తున్నాయి. ఈ తరుణంలో మరోసారి అధికారమే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ మరింత స్పీడును పెంచింది. సీఎం వైఎస్ జగన్ ఇప్పటికే సర్వేల ఆధారంగా పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చుతూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులు.. అంచనాలు.. బలం.. బలగం.. ఇలా చాలా విషయాలను పరిగణలోకి తీసుకుని.. మొదటి విడతలో 11మంది.. సెకండ్ లిస్ట్‌లో 27మంది, మూడో లిస్ట్‌లో 21 మంది.. నాలుగో లిస్ట్‌లో 9మంది ఇన్చార్జులను మార్చారు. మొత్తంగా నాలుగు విడతల్లో 58 అసెంబ్లీ,10 లోక్‌సభ స్థానాల ఇన్‌ఛార్జ్‌లని నియమించారు. అయితే, త్వరలోనే మరో రెండు విడతల్లో అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుండటంతో వైసీపీ ఎమ్మెల్యేల్లో టెన్షన్ నెలకొంది. అభ్యర్థుల ఎంపికపై స్పీడ్ పెంచిన వైసీపీ.. ఇన్‌ఛార్జ్‌ల మార్పుపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే దశలవారీగా నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌ల నాలుగు లిస్టులు రిలీజ్ చేసిన వైసీపీ.. మిగిలిన అభ్యర్థుల ఎంపికపై మరింత స్పీడ్ పెంచింది. ఈ తరుణంలో పలువురు ఎమ్మెల్యేలు, నేతలకు సీఎంవో నుంచి పిలుపు అందడంతో తాడేపల్లికి క్యూ కట్టారు. ఇవాళ శిల్పా చక్రపాణిరెడ్డి, రమేష్‌బాబు, కొట్టు సత్యనారాయణ, మోపిదేవి వెంకటరమణ సీఎంవోకు వెళ్లారు. ఇక.. రేపల్లె ఇన్‌ఛార్జ్‌గా నియమించాలని మోపిదేవి పట్టుబడుతుండగా.. ఇప్పటికే ఈవూరు గణేష్‌ను నియమించించింది వైసీపీ అధిష్ఠానం. ఈ క్రమంలో వైసీపీ అధినేత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ఇదిలాఉంటే.. వైసీపీ రాజీనామాల పర్వం కూడా కొనసాగుతోంది. సీటు దక్కకపోవడంతో ఇప్పటికే పలువురు నాయకులు పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా.. ఎంపి పదవికి, వైసిపి సభ్యత్వానికి క్రిష్ణ దేవరాయలు రాజీనామా చేశారు. గుంటూరు నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేయడానికి ఇష్టపడని ఎంపీ ఊహించిన విధంగానే వైసిపిని వీడారు. అయితే ఆయన టీడీపీలో చేరతారా.. నర్సరావుపేట నుంచే ఎంపీగా పోటీ చేస్తారా అన్నదానిపై స్పష్టత రాలేదు

# ఉప్పల్ లో మంచినీటి సమస్యలను పరిష్కరించాలి




-జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వినతి

ఉప్పల్, జనవరి 23 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిల్లా మండలి ఎండికి విజ్ఞప్తి చేశారుజలమండలి ప్రధాన కార్యాలయం లో జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వాటర్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పది డివిజన్లో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్కు సంబంధించిన పలు సమస్యలను ఎండి సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆయన వెల్లడించారు. మంచినీటి సరఫరా, నూతన పైపులైన్ల ఏర్పాటు, మరమ్మత్తులు, కలుషిత నీటి సమస్య, లీకేజీల వంటి సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. అందుకు జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యలను భర్త గర్జన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , సాయి జెన్ శేఖర్,గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సోదరులకు ఇచ్చిన మాట నిలుపుకున్న రజితాపరమేశ్వర్ రెడ్డి

## -కురుమ భవనం అదనపు అంతస్తుకు రూ.30 లక్షల మంజూరు




ఉప్పల్, జనవరి 23 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ లోని కురుమలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస-ౣన్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ లోని కాకుండా నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న కురుమ సోదరులు అన్ని రకాల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతోనే ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థిని మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ఉప్పల్ కురుమ సంఘం సోదరులకు మంగళ వారం రజితాపరమేశ్వర్ రెడ్డి కురుమ భవన నిర్మాణానికి మంజూరు అయిన రూ.30 లక్షలకు సంబంధించిన అలాట్ మెంట్ కాపీలను రజితాపరమే-శ్వర్ రెడ్డి అంద చేశారు. మిగతా వారికి కూడా దశల వారీగా హామీలను నెరవేర్చనున్నట్టుగా ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కురుమసంఘం అధ్యక్షులు గౌరిగ ఐలయ్య ,జన్ని రఘు కురుమ ,గౌరిగ మల్లేష్ ,రేవు కృష్ణ ,సోమ్ జంగయ్య గా ,షాగా పెంటయ్య ,బచ్చ రామ్ ,శివ పాల్గొన్నారు.

# అపార్టుమెంట్లో కొలువైన బాలరాముడు

## పరవశించిన భక్తజనం

## -అపురూప జగపతి హైట్స్ లో అంగరంగ వైభవగా అయోధ్య రాముని వేడుకలు



ఉప్పల్, జనవరి 23 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ అపురూప జగపతి హైట్స్ లో సోమవారం రాత్రి నిర్వహించిన ఆయోధ్య శ్రీ రామ్ లల్లా ప్రతిష్ఠ వేడుకులు అంభరాన్నంటాయి. చిన్న పెద్ద అందరు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామి వారి వేడుకలకు హాజరైనారు. స్వామివారి ప్రత్యేక పూజల అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. దారి పోడువునా శ్రీరామ నామ జపంతో భక్తులు పరవశించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయోధ్య సేవ కమిటీ నిర్వహాకులు పూర్ణ చందర్ రావు, గోపాల కృష్ణ, రంగనాథ్, ముధాకర్ రెడ్డి, సాకమూరి హరీష్, మధన్ మోహన్, శ్రీనివాసరావు లు మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని ఈ సంవత్సరం మాత్రమే వచ్చే ఈ అపురూపమైన పండుగను నిర్వహించుకోవడం అదృష్టంగా బావిస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండువను తమ వంతుగా విరాలాల సేకరణతో స్వామి వారి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలకనుగుణంగా ఉత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యూనివర్సిటీ మాజీ విసి అనుమాండ్ల భూమయ్య, నాగరాజు, ఆపార్టుమెంట్ మహిళలు ఉమా, గీతావాణి, సంధ్యరాణి, రోహిణి, సునిత, పద్మారెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి అభినందనలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, జనవరి 23 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా నియమితులైన మాజీ మంత్రి షబ్బీర్ అలీ ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్ ,ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తరహా పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, జనవరి 23 ( వాస్తవ తెలంగాణ ): చిన్నతర పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శాయ శక్తులకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ లో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్స్ లక్ష్మీనారాయణ నగర్ ఐ డి ఏ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కి సంబందించి ఏటువంటి ఇబ్బందులు ఉన్నాకూడా దానికి సంబందించి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని చిన్నతరా పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు ఎస్. అలగ్జండర్ , విజయ్ ,ఆదినారాయణ,శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, సాయి జెన్ శేఖర్ , ఆకుల మహేందర్, నిరంజన్ చారి, రాములు బొడ్డు రవీందర్, గడ్డం పాపిరెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కృషికి మహిళా మోర్చా ప్రత్యేకంగా పాటుపడుతుంది

## - రాష్ట్ర రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి



ఉప్పల్, జనవరి 23 ( వాస్తవ తెలంగాణ ):తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలిగా డాక్టర్ మేకల శిల్పారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ రాష్ట్రకార్యా లయంలో ఆమె మహిళా మోర్చా బాధ్యతలు చేపట్టారు. మహిళా మోర్చాను బలోపేతం చేయడంతోపాటు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కృషికి మహి ళా మోర్చా ప్రత్యేకంగా పాటుపడుతుందని చెప్పారు. కాగా… గతంలో శిల్పారెడ్డి మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేశారు. కొంత కా లంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గాపొల్గొంటూ నిరంతరం ప్రజల్లో ఉంటున్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఉప్ప ల్లో పుట్టి పెరిగిన ఆమె.. శ్రీదా చిల్డ్రన్స్ హాస్పిటల్ ను ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికీ నవజాత శిశువులు, చిన్న పిల్లలు, యువకులకు ప్రత్యేకంగా సేవలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజ య, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు వన్నాల హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మోర్చా అధ్యక్షురాలిగా ఎన్నికైన శిల్పాను సన్మానించి అభినందించారు.

# జూమ్ టెక్నాలజీతో కలిసి ఫోరెన్సిక్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన రష్యా ఏసీఈ ల్యాబ్




తెలంగాణలో మరో అంతర్జాతీయ ప్రతిష్టాత్మక సంస్థ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. డిజిటల్ ఫోరెన్సిక్, డేటా రికవరీలో దిగ్గజ కంపెనీ అయిన రష్యాకు చెందిన ఏఈసి ల్యాబ్ జూమ్ టెక్నాలజీస్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో అత్యాధునిక ఫోరెన్సిక్ సెంటర్, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం నాడు ఏసీఈ లాబ్ సీఓఓ మ్యాక్స్ పుతివ్ సేవ్, జూమ్ టెక్నాలజీస్ సీఓఓ తోపాటు ఆ సంస్థల ప్రతినిధులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో సమావేశమయ్యారు. తాము ఏర్పాటు చేయబోతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రతిపాదనలపై మంత్రికి వివరించారు. ప్రభుత్వపరంగా కావాల్సిన సహాయ సహకారాల గురించి వారు చర్చించారు. 129 దేశాల్లో తమ సంస్థ కార్యకలాపాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబకు సంస్థ ప్రతినిధులు తెలిపారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో ఆయా దేశాల దర్యాప్తు సంస్థలతో కలిసి పనిచేస్తున్న అనుభవం తమకు ఉందని వివరించారు. డేటా లాస్, డిజిటల్ ఇన్వెస్టిగేషన్ సవాళ్లను అధిగమించడానికి భారతీయ వ్యాపారాలు, బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు, దర్యాప్తు సంస్థలకు తాము సహకరిస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేకమైన సాంకేతికతతో ఉన్నత స్థాయి నైపుణ్యాలు కలిగిన సాంకేతిక నిపుణులతో ఆయా సంస్థలకు తాము వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడంలో నిష్ణార్థులమని తెలిపారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ లో మన్నే యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలలో పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ . ఈ సంధ-ర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతదేశం యొక్క గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరిగా నేతాజీ యొక్క శక్తిని జ్ఞాపకం చేసుకోవడానికి మరియు గౌరవించటానికి ప్రతి సంవత్సరం జనవరి 23 న జరుపుకుంటాము అని అన్నారు. భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ విప్లవకారుడు మరియు దూరదృష్టి గల స్వాతంత్ర్య సమరయోధుడు అని, అతను తన జీవితమంతా తన జాతి స్వాతంత్ర్యం మరియు గౌరవం కోసం పోరాడాడు అని, సుభాష్ చంద్రబోస్ గొప్ప ధైర్యం మరియు సంకల్ప శక్తి ఉన్న వ్యక్తిబీ అతను తన మాతృభూమికి నిజమైన కుమారుడు, పండితుడు, దేశభక్తుడు,



నాయకుడు, మేధావి, దూరదృష్టి గలవాడు, సామ్యవాది , యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల హరీష్ రెడ్డి,కొడిచర్ల మహేందర్, పిట్ల మనోహర్, కొల్లా శంకర్, పండుగ సూర్య, దక్కయ్య, ఉప్పల చంద్ర శేకర్, పోలాకి కిషోర్, నవీన్ కుమార్, శ్రీనివాస్,%వా%.కిషోర్ ,ఈ . సాయి, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తజనసందోహంగా అయోధ్యాపురి..

## బాలరాముడిని దర్శించుకున్న 3 లక్షల మంది భక్తులు



శ్రీరామ జన్మభూమి అయోధ్యాపురి భక్తజనసందోహంగా మారింది. మొదటి రోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి ఇప్పటి వరకూ 2.5 లక్షల నుంచి 3 లక్షల మంది భక్తులు రామ్ లల్లాను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. భక్తజనసందోహంగా మారింది. వంద ఏళ్లుగా ఎదురుచూ-స్తున్న కోట్లాది మంది భారతీయుల కల సాకారమవుతూ.. అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాలరాముడి రూపంలో శ్రీరాముడు కొలువుదీరిన విషయం తెలిసిందే. దీంతో నేటి నుంచి శ్రీరాముడి దర్శనానికి సాధారణ భక్తులకు అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవ్యమైన రామ మందిరంలో దివ్యమైన అవతారంలో కొలువుదీరిన శ్రీరాముడిని చూసేందుకు భక్తులు రామాలయానికి పోటెత్తారు. భక్తులు తెల్లవారుజామున 3 గంటలకే మందిరం వద్దకు చేరుకోగా.. ఉదయం 7 గంటల నుంచి ఆలయంలోకి అనుమతిస్తున్నారు. ఇక మొదటి రోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి ఇప్పటి వరకూ 2.5 లక్షల నుంచి 3 లక్షల మంది భక్తులు రామ్ లల్లాను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో 3 లక్షల మంది దర్శనం కోసం వేచిఉన్నట్లు చెప్పారు. భక్తులకు నిరంతరం రాములోరి దర్శన భాగ్యం కల్పించేందుకు స్థానిక యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని పేర్కొన్నారు. మరోవైపు బాలరాముడి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిపోయింది. ఈ క్రమంలో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. రద్దీని అదుపుచేసందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. రద్దీ నేపథ్యంలో రాములోరి దర్శనానికి సమయం పడుతుండటంతో భక్తులు సహనం కోల్పోతున్నారు. ఈ క్రమంలో అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ (%వ-ఎబతీఱఎ%) సిబ్బందిని తోసుకుంటూ ఆలయంలోకి దూసుకెళ్తున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. అయితే, ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ క్యాంపు కార్యాలయంలో మంత్రి చేతుల మీదుగా క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారుల సంఘం అధికారులు అందరూ కలిసికట్టుగా పనిచేసే రైతులకు వ్యవసాయ సాగు గురించి పంటల గురించి నైపుణ్యం పెంచాలని వ్యవసాయ అధికారులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందుతోపాటు తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షులు రాజు. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డిలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి పట్టణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీధర్, ఉపాధ్యక్షుడు సజ్జత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్ సహాయ



కార్యదర్శి గడ్డం పాండు రంగం కార్యవర్గ సభ్యులు సాయి వరాల రాము. నేతాజీ నగర్ సమితి నాయకులు రాజేశ్వర్, గంగాధర్, ఆంజనేయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి కార్యకర్తలు రాహుల్ గాంధీ న్యాయభారత్ జూడో యాత్ర పై బిజెపి దాడికి నిరాశనంగా సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం నుంచి వస్తా బస్టాండ్ వరకు ర్యాలీ జరిగినది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, పట్టణ అధ్యక్షులు జార్జి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్, కౌన్సిలర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు చాలా మంది పాల్గొన్నారు.



# యాష్ ఆయిల్ విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్.

**వారి వద్ద నుండి రెండు లీటర్ల యాష్ ఆయిల్ స్వాధీనం. దాని విలువ సుమారు 12 లక్షల వరకు ఉంటుంది.**

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్: ఈ మేరకు బాలానగర్ జోన్ డీసీపీ కార్యాలయంలో మంగళవారం డిసిపి శ్రీనివాసరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలనగర్ ఎస్ఓటి , సనత్ నగర్ లాండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు వారి వద్ద నుండి రెండు లీటర్ల యాష్ ఆయిల్, మూడు మొబైల్ ఫోన్స్, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు 12 నుండి 15 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. శ్రీకాకుళం నుండి బతుకుదెరువు కోసం హైదరాబాద్ నగరం వచ్చి మూసాపేట్ ఏరియాలో నివాసం ఉంటున్న బాలరాజ్ అనే పాత నేరస్తుడు. ఇతడు సంక్రాంతి పండుగకు సొంత ఊరు వెళ్లి అక్కడ చింతపల్లి లో నివాసముండే నాగార్జున అనే వ్యక్తితో ఉన్న పరిచయంతో అతని వద్ద నుండి యాష్ ఆయిల్ కొనుగోలు చేసి హైదరాబాదులో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బోయిన్పల్లి ఏరియాలో నివాసం ఉంటున్న సతీష్,, నాగేష్ అనే ఇద్దరు వ్యక్తులతో బాలరాజుకు గతంలో ఉన్న పరిచయంతో వారికి యాష్ ఆయిల్ ను అందించాడు. వారు యాష్ ఆయిల్ ను తరలిస్తున్న సమయంలో ఫతేనగర్ బ్రిడ్జి వద్ద బాలనగర్ ఎస్ ఓ టి, సనత్ నగర్ పోలీసులు సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని




అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిపై గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు ఉన్నట్లు విచారణలో తేలిందని పేర్కొన్నారు. చాకచక్యంగా వ్యవహరించి యాష్ ఆయిల్ విక్రయిస్తున్న వ్యక్తులను పట్టుకున్న ఎస్ఓటి డిసిపి శ్రీనివాస్, ఎస్ఓటి అడిషనల్ డిసిపి శోభన్, ఏసిపి గంగారం, సనత్ నగర్ ఇన్స్పెక్టర్, బాలానగర్ ఎస్ఓటి పోలీసులను సిపి అభినందించినట్లు తెలిపారు. ఎవరైనా ఇటువంటి మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నట్లు మీకు తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని ఈ సందర్భంగా డిసిపి శ్రీనివాసరావు సూచించారు.

# పెండింగ్ పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : కూకట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్ తో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు. జోనల్ కమిషనర్ కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని నియోజకవర్గంలోని నాళాల అభివృద్ధి చేసి రిటర్నింగ్ వాల్స్ నిర్మించాలని పార్కులు, గ్రేవీ యార్డులు రోడ్లకు సంబంధించి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కు ఇబ్బంది లేకుండా సత్వ-రమే నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలనరు . నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు .ప్రభుత్వం ఏదైనా అందరం కలిసికట్టుగా పనిచేసి ప్రజల కోసమే మేమున్నామనే భరోసా కల్పించాలని అన్నారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి పండాల



సతీష్ గౌడ్, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబూరావు, పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా ఎమ్మెల్యే గాంధీ

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి మున్సిపల్ అల్విన్ కాలనీ డివిజన్ లోని పలు కాలనీ లో సమస్యలు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై కాలనీవాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




తో కలిసి ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగాఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పల కాలనీల లో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, త్వరలోనే కాలనీల లో పర్యటిస్తామని, దృష్టికి , కార్పొరేటర్ దృష్టికి ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు .ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు

# కేంద్రం పొలిటికల్ సెలవులపై సీఎం మమత ఫైర్



కేంద్ర ప్రభుత్వంపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పొలిటికల్ ప్రోగ్రామ్స్‌కు సెలవు ప్రకటిస్తారు.. కానీ ఈ దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుక రోజున మాత్రం సెలవు ఇవ్వరు అని వ ం వ ం త మండిపడ్డారు. కోల్‌కతా : కేంద్ర ప్రభుత్వంపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పొలిటికల్ ప్రోగ్రామ్స్‌కు సెలవు ప్రకటిస్తారు.. కానీ ఈ దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుక రోజున మాత్రం సెలవు ఇవ్వరు అని మమత మండిపడ్డారు. అయోధ్య రామమందిరం ప్రాణప్రతిష్ఠ వేడుకను కేంద్ర ప్రభుత్వం పొలిటికల్‌గా వాడుకుందని ఆమె పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి రోజున దేశ వ్యాప్తంగా సెలవు ప్రకటించాలని తన జీవితాంతం పోరాడాను. ఆ విషయంలో తాను విఫలమయ్యాను.. తనను క్షమించండి అని మమత అన్నారు. ఇక రామమందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సెలవు ప్రకటించిన సంగతి తెలిసిందే. పలు రాష్ట్రాలు మధ్యాహ్నం 2:30 గంటల వరకు సెలవు ప్రకటించాయి. ప్రాణప్రతిష్ఠ వేడుక సందర్భంగా దేశ వ్యాప్తంగా రామభక్తులు ఎక్కడికక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానాలు, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టి రామభక్తిని చాటుకున్నారు.

# ఎన్నికలకు సిద్ధంకండి పక్కా ప్రణాళికతో ముందస్తు ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఆదేశాలు





నెల్లూరు, జనవరి 23 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :ఎన్నికలు సమీపిస్తుండడంతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పక్కా ప్రణాళికతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల ప్రక్రియకు చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై రిటర్నింగ్, నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఎన్నిక కొత్తగానే వుంటుందని భావించి అధికారులు ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా, నిబంధనలు అతిక్రమించిన ఎవ్వరూ కాపాడలేరని, ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యలు కఠినంగా వుంటాయన్నారు. మనకు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఒకేసారి జరగనున్న దృష్ట్యా ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, అధికారులందరూ బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధం కావాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రధానంగా 17 అంశాలను పాటించాలన్నారు. మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంటు, ట్రైనింగ్ మేనేజ్‌మెంటు, మేటీరియల్ మేనేజ్‌మెంటు, ట్రాన్స్‌పోర్టు మేనేజ్‌మెంటు, కంప్యూటరైజేషన్, ఐటీ, స్వీప్, శాంతిభద్రతలు, ఇవీఎం మేనేజ్‌మెంటు, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, మీడియా, కమ్యూనికేషన్ ప్లాన్, ఎలక్ట్రోరల్ రోల్స్, కంప్లయింట్స్ పరిష్కారం, ఓటర్ హెల్ప్‌లైన్, అబ్జర్వర్లు, సైబర్ సెక్యూరిటీ మొదలైన విభాగాలకు సంబంధించి నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. అధికారులందరూ ఆర్‌వో బుక్‌ను కచ్చితంగా చదివి ఎన్నికల సంఘం నిబంధనలను అవగాహన చేసుకోవాలన్నారు. నామినేషన్ గదులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చే గదులు విశాలంగా అన్ని సౌకర్యాలు కలిగి వుండేలా చూసుకోవాలని, మంచి భోజనం, తాగునీటి సదుపాయలు కల్పించాలన్నారు. రిటర్నింగ్, నోడల్ అధికారులు వారికి అవసరమైన సిబ్బందిని ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, డిఆర్‌వో లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, ఏఎస్పీ సౌజన్య, డిప్యూటీ కలెక్టర్లు చిన్నఓబులేసు, ప్రేమ్‌కుమార్, డిఆర్‌డిఏ, డ్వామా పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, ఆర్డీవోలు మలోల, మధులత, శీనానాయక్, డిఇవో గంగాభవాని, సిపివో రాజు, నుడా వీసీ బాపిరెడ్డి, డిడి ఐఅండ్‌పిఆర్ సదారావు, స్కిల్ డెవలప్‌మెంటు అధికారి వినీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపడంతో సఫలీకృతం అవడంతో సంబరాలు చేసుకున్నారు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనం నందు సిఐటియు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు చర్చిలు సఫలీకృతం కావడంతో ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రం జిల్లా డివిజన్ మండల సమన్వయంతో పనిచేయడంతో రాష్ట్ర ప్రభుత్వంలో పోరాడి కోరిన హామీలను నెరవేర్చగలిగారని అదేవిధంగా అంగన్వాడీలు పట్టుదలతో ఇన్ని కష్టాలు ఎదురొచ్చినా ఎదుర్కొని సమ్మె ను విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డిపల్లికి చెందిన కే కళ్యాణి ఎనిమిదవ నెల గర్భవతి అయినా అంగన్వాడి సమ్మె జరిగినన్ని రోజులు సమ్మెలో పాల్గొని మద్దతు ఇవ్వడం జరిగినది ఆ కళ్యాణికి అంగన్వాడి కార్యకర్తలు సన్మానించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య సిపిఎం నాయకులు ఫర్ దిన్ భాష సీతారాంపురం సిఐటియు నాయకులు కోడె రమణయ్య అంగన్వాడి బండగానిపల్లి ఎంపీటీసీ కాకు విజయ నాయకురాలు ప్రమీల పలువురు అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే విజయీభవయాత్రను జయప్రదం చేయండి

## పార్టీ శ్రేణులకు ఎంపీపీ తుమాటి పిలుపు



చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :చేజర్ల మండలంలో బుధవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చేపట్టిన విజయీభవ యాత్రలో పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నివాసంలో చేజర్ల జడ్పిటిసి పీర్ల పార్థసారథి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తొలుత మధ్యాహ్నం మూడు గంటలకు ఎమ్మెల్యే మండల కేంద్రమైన చేజర్లలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆసరా నాలుగో విడత చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఐదు గంటలకు కోటి తీర్థం గ్రామంలో కోటి 80 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించి, వైయస్సార్ విలేజ్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి విగ్రహావిష్కరణలో పాల్గొంటారని తర్వాత విజయీభవ యాత్ర చేపడతారని విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

# సిపిఎస్ తొలగించి పాత పెన్షన్ విధానం అమలు చేయండి

## మాముడూరు జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు డిమాండ్



చేజర్ల జనవరి 23 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) మండలంలోని మాముడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం సిపిఎస్ తొలగించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మరియు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మాముడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా అమలు చేయకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని కనీసం పెండింగ్ బకాయిలు కూడా ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఉపాధ్యాయులు దయనీయ పరిస్థితుల్లో బ్రతుకుతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని వెంటనే సిపిఎస్ విధానాన్ని సిపిఎస్ విధానాన్ని తొలగించి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# 27 నా ఉదయగిరి మండల సర్వసభ సమావేశం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని మండల సర్వసభ సమావేశం ఈనెల 27న స్థానిక శ్రీ శక్తి భవనంలో జరుగుతుందని ఎంపీడీవో డి ఈశ్వరమ్మ తెలిపారు ఎంపీపీ మూలే పద్మజ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై పలు సమస్యలపై సమీక్ష సమావేశం జరుగుతారన్నారు

# ప్రతి పల్లె బాగుండాలి అదే నా ధ్యేయం మూలే



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:ఉదయగిరి మండలంలోని ప్రతి గ్రామం బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నినాదంతో ఉదయగిరి ఎంపీపీ మూలే పద్మజా వినయ్ రెడ్డిలు ముందుకు వెళ్తున్నారు ప్రతి గ్రామం ప్రతి పల్లె శుభ్రంగా పరిశుభ్రంగా ఉండాలి ప్రతి ఒక్కరు బాగుండాలి అన్న దృఢ సంకల్పంతో తమ సొంత నిధులు వెచ్చించి ప్రతి పల్లెలో ప్రోక్లైన్ పెట్టి చెట్లు తొలగించడం రోడ్లు శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు అందులో భాగంగా మంగళవారం మండలంలోని నేలటూరు పంచాయతీ లోనే సర్వర బాద్ ఎస్సీ కాలనీలో రోడ్డుపక్కల చెట్లు తొలగించే కార్యక్రమం నిర్వహిస్తున్నారు గతంలో ఎంతోమంది ఎంపీపీలు ఉన్నప్పటికీ ఇలాంటి మంచి కార్యక్రమాలకి ఎప్పుడు దోహద పడలేదని ప్రస్తుతం ఉన్న మండలం ఎంపీపీ మూలే పద్మజా వినయ్ రెడ్డిలు పల్లె ప్రాంత ప్రజల కోసం మంచి పనులకు శ్రీకారం చుట్టారని స్థానిక ప్రజలు చర్చించుకోవడం గొప్ప విశేషం ఇది ఒక ఎంపీపీ పద్మజ వినయ్ కుమార్ రెడ్డిలకు మాత్రమే దక్కుతుందని స్థానికులు చెప్పుకోవడం గొప్ప విషయం గా భావించవచ్చు

# 25న గ్రామసభలు నిర్వహించాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలంలో పంచాయతీ కార్యదర్శులు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఈ నెల 25న ప్రతి పంచాయతీలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీకి తప్పనిసరిగా గ్రామసభ నిర్వహించి రూపొందించాలని ఈవో పి ఆర్ డి ఎం మల్లికార్జున్ మంగళవారం తెలిపారు రూపొందించిన గ్రామసభల ప్రణాళిక తీర్మానాలను ఈనెల 31న ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు ప్రణాళికల తయారీకి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు

# పకృతి వ్యవసాయం లోకి ఎక్కువ మంది రైతులను విస్తరణ వచ్చేలా చూడాలని



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి మండలం మరియు వింజమూరు మండలాల ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జి లకి స్థానిక రైతు భరోసా కేంద్రం నందు ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ ది మాలకొండయ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పొలాల సందర్శించి పారదర్శకంగా వారికి నేచురల్ ఫార్మింగ్ సర్టిఫికెట్స్ మంజూరు కొరకు సిబ్బంది కృషి చేయాలనీ ఈ సర్టిఫికెట్స్ ఆధారంగా రైతులు పండించే ఉత్పత్తు లు మంచి ధరకి మార్కెటింగ్ చేసుకోవచ్చు అని ప్రకృతి వ్యవసాయ జిల్లా మార్కెటింగ్ జూనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ కె.కోటి ఈ సమావేశం లో తెలియజేసారు. అనంతరం ఉదయగిరి అగ్రికల్చర్ ఆఫీసర్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లోకి ఎక్కువ మంది రైతులు విస్తీర్ణం వచ్చేలా చూడాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం జిల్లా ప్రాజెక్ట్ అధికారి ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్స్ మల్లెల సురేష్ మరియు సిబ్బంది చేస్తున్న నిరంతర ఆదాయం వచ్చే మోడల్స్,పలు పంటల సాగు విధానం తిరుమలాపురం గండిపాలెం గ్రామాలను సందర్శించి రైతులు కి నిరంతరం ఆదాయం వచ్చే పంటలు మోడల్స్ ను రైతులు ఎక్కువ విస్తీర్ణం లో చేయించాలని సిబ్బందికి చూసించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రకృతి వ్యవసాయం విభాగం నుండి ఎన్ ఎఫ్ ఏ చంద్ర, విజయ్ ఉదయగిరి అగ్రికల్చర్ ఆఫీసర్ నాయక్ వింజమూరు మరియు ఉదయగిరి మండలాల యూనిట్ ఇంచార్జి లు పాల్గొన్నారు.

# వెంకట్రావు పల్లి లో కుల గణన సర్వే




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం సచివాలయం పరిధిలోగల వెంకటరావుపల్లిలో మంగళవారం కుల గణన సర్వే జరుగుతుంది ఇందులో భాగంగా సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ ఉదయం 6 గంటల నుంచి సర్వే ప్రారంభించారు సర్వర్ సక్రమంగా రాకపోయినప్పటికీ ఎమ్మార్వో ఎంపీడీవో వారి ఆదేశాల మేరకు తమకి ఇచ్చిన సమయంలో సర్వే పూర్తి చేస్తామని సచివాలయ సిబ్బంది తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి పోయి కుల గణన సర్వే నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ ఖజా మొహిదీన్ వాలంటరీ వెంకటేశ్వర్లు హరి సుదర్శనమ్మతదితరులు పాల్గొన్నారు

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా

## ఉపాధ్యక్షురాలుగా జ్యోతి భీమ్ భరత్ నియామకం

వాస్తవ తెలంగాణ చేవెళ్ల : రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా జ్యోతి భీమ్ భరత్ ఎన్నికయ్యారు. మంగళవారం గాంధీభవన్ లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జయమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జ్యోతి భీమ్ భరత్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీత రావు జ్యోతి భీమ్ భరత్ కు నియామక పత్రం అందజేశారు.



## ప్రధానోపాధ్యాయులకు జగనన్న టాయిలెట్స్ క్లీనింగ్ రసాయనాలను పంపిణీ



### చేసిన మండల విద్యాశాఖ అధికారి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి మండలంలోని అన్ని ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం వారు సరఫరా చేసిన టాయిలెట్ బౌల్ క్లీనర్, బాత్రూం క్లీనర్, ఎయిర్ ఫ్రెషర్ రసాయనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసిన ఈ రసాయనాలతో ప్రతిరోజు కనీసం మూడుసార్లు టాయిలెట్స్ ను శుభ్రం చేసే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆయాలకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సి ఆర్ ఎం టి లు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు ఇవ్వండి



### కందవాడ ఎంపిటిసి రవీందర్

వాస్తవతెలంగాణ చేవెళ్ల :గ్రామభివృద్ధికి నిధులివ్వాలని మంగళవారం కందవాడ ఎంపిటిసి రవీందర్ ,చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని అయన నివాసంలో కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలోని సమస్యలను ఆయన దృష్టి కి తీసుకెళ్లారు. గ్రామంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,వివిధ అభివృద్ధి పనులకు ఎంపీ ఫండ్ నుండినిధులు ఇవ్వాలని కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ రంజిత్ రెడ్డి ,ఎంపీ ఫండ్ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు 8 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారని ఎంపీటీసీ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరా ఆధారంతో ఐదుగ్రా బంగారు ఉంగరాన్ని బాధితుల కుటుంబానికి అప్పగించిన క్రైమ్ టీమ్ పోలీసులు

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: 14/01/2024 రోజున తోకల సతీష్ వినోభా నగర్ , వాళ్ళ అక్క అయిన పద్మ కి ఆరోగ్యం బాగా లేనందున లక్ష్మీ నగర్ లోని మోహన్ రావు హాస్పిటల్ కి తీసుకవచ్చినరు . అక్కకి ఉన్న 5గ్రా బంగారు ఉంగరం ఎక్కడో పడిపోయింది అని వెంటనే జీడికే వన్ టౌన్ సిఐకి ఫిర్యాదు చేశారు సీఐ క్రైమ్ టీమ్ కి చెప్పినారు క్రైమ్ టీమ్ వెంటనే దగ్గర లో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా బంగారు ఉంగరం దొరికిన వాళ్ళని గుర్తించి వాళ్ళని పీస్ కి పిలిపించి , భాదితులకు 5గ్రా బంగారు ఉంగరం అప్పగించడం జరిగింది కాబట్టి ఈ రోజులో సీసీ కెమెరాల ప్రాధాన్యాత ఎంతగానో ఉంది. కావున అందరూ సీసీ కెమెరాలు పెట్టుకోగలరని తెలియజేయడమైనది.




## నాగారం లో విద్యార్థులకు యోగా మట్స్ పాదరక్షలు పంపిణీ చేసినా విశ్వక్ సంగటిత్ సంస్థ



### పాల్గొన్న చైర్మన్ చంద్రారెడ్డి.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు చెప్పులు మరియు యోగ మ్యాట్స్ విశ్వక్ సంఘటి సంస్థ అధ్వర్యంలో నాగారం చైర్మన్ చేతా పాఠశాల విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ రోజు నాగారం లో మొత్తం 6 పాఠశాలలో 2365 విద్యార్థులకు విశ్వక్ సంగటిత్ సంస్థ అందించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ చంద్ర రెడ్డి మరియు వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ కమీషనర్ రాజేంద్ర కుమార్ మేనేజర్ చంద్రశేఖర్, స్కూల్ హెచ్ఎం, టీచర్లు పాల్గొన్నారు .

## భారత ప్రధాని నరేంద్రమోదీ వికసిత భారత్ సంకల్ప యాత్ర

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఈరోజు గోదావరిఖని విట్టల్ నగర్ లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సంక్షేమ పతకాలపై ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమనికి బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి యస్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోదీ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశ పెట్టారని మహిళల కోసం ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ప్రతి ఒక్కరికి వైద్యం అందాలని 55 కోట్ల మందికి ఐష్మన్ బావ పేరులో పేద ప్రజల కోసం ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు నాలుగు కోట్ల పక్క గృహాల నిర్మాణం దేశంలో 88 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు ఇస్తున్నారని తెలిపారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని నరేంద్రమోదీ సారథ్యంలో మూడవసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి



జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,ఉపాధ్యక్షులు మాతంగి రేణుక బీజేపీ విట్టల్ నగర్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్ తోపాటు ఏ ఎన్ యం లు అర్పిలు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే ఈనెల 28వ తేదీ లోపల నూటికి నూరు శాతం పూర్తి చేయాలని

### తెలియజేసిన మండల విద్యాశాఖ అధికారి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని వెంగళరావు నగర్ మరియు తిమ్మాపురం పంచాయతీలకు కులగణన సర్వేపై స్పెషల్ ఆఫీసర్ గా పనిచేయుచున్న ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు ఈరోజు తిరుమలాపురం పంచాయతీ నందు సచివాలయ సిబ్బందితో మరియు వాలంటీర్లతో కుల గణన సర్వేపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కుల గణన సర్వేపై స్పెషల్ ఆఫీసర్ అయిన మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నిన్నటి వరకు కుల గణన సర్వే 40% మాత్రమే పూర్తయి ఉందని రేపటిలోగా 70 శాతం పూర్తి కావాలని ఈనెల 28వ తేదీ లోపల నూటికి నూరు శాతం పూర్తి కావాలని వాలంటీర్లకు మరియు సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. తన పరిధిలోని నూటికి నూరు శాతం కులగణన సర్వే పూర్తిచేసిన వాలంటీర్ వ్యాకరం లక్ష్మీదేవి గారిని



మండల విద్యాశాఖ అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం రోజున ఆజాద్ హిందూ ఫౌజ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ లాంటి దేశభక్తులను ఆదర్శంగా తీసుకొని యువతి యువకులు సమాజం కోసం పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్ , బాయికాడి ఆంజనేయులు , ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లె పాటి మాధవి ,గడ్డం వెంకట్, దామోజీ రవి చారి ,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సిటీ టైగర్ పి వి రమణ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో రాజకీయ పార్టీలకు అతీతంగా అన్నా అంటే నేనున్నానని ధైర్యమిచ్చే సిటీ టైగర్ పివి రమణ జన్మదిన వేడుకలు నాయకులు అభిమానుల పాత్రికేయులు అధిక సంఖ్యలో విచ్చేసి శాలువా సత్కరించి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కేకును కట్ చేశారు అభిమానులు నృత్యాలతో భారీగా బాణాసంచాలు పేల్చి అభిమాన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పివి రమణ మాట్లాడుతూ అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యక్షంగా పరోక్షముగా సామాన్య మాధ్యమాల్లో శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో



సీనియర్ పాత్రికేయులు పుట్టి నగేష్ ముదిరాజ్ కాసాని రంజిత్ ముదిరాజ్ అంజిబాబు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి కలెక్టర్

వాస్తవ తెలంగాణ సంగారెడ్డి న్యూస్ :ప్రభుత్వ భూముల రక్షణకు ఆయా శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ భూముల రక్షణ ప్రథమ బాధ్యత రెవెన్యూ శాఖ అని రెవెన్యూ శాఖ వారు తప్పనిసరిగా ఆయా ప్రభుత్వ భూములను పరిగణలో ఉంచుకోవాలని సూచించారు. మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలకు ఇలాంటి అనుమతులు ఇవ్వకూడదని కమిషనర్లకు సూచించారు సమావేశంలో అధికారులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములలో ఎలాంటి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు.



## ఈటూరు అనసూయ కి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు





దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) దేవరుప్పుల మండల నమస్తే తెలంగాణ విలేకర్ ఈటూరి విజయ్ కుమార్ వారి తల్లి అనసూయ దశదినకర్మలో మంగళవారం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు,మండల రైతు కోఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి,వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి,మార్కెట్ డైరెక్టర్ కుతాటి నరసింహులు,తాటిపెల్లి మహేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొందుగుల సోమయ్య,శీల తిరుమలేష్,చింత నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లినేరేడ్మెట్ డివిజన్ లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్న : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి:మల్కాజిగిరి నియోజకవర్గం లోని నేరేడ్మెట్ డివిజన్లోని స్వర్ణాంధ్ర ఫేస్ 2, రామ హౌసింగ్ కాలనీ యాప్రాల్, మహాలక్ష్మి కాలనీ, జె జె నగర్ లలో స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీరింగ్, జలమండలి, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్, జిహెచ్ఎంసి స్ట్రీట్ లైట్స్ అధికారులు, స్థానిక కాలనీవాసులతో కలిసి సీసీ రోడ్లు, డ్రైనేజీ , బాక్స్ డ్రైన్ అవుట్ లెట్స్, త్రాగునీరు వీధి దీపాలు, జై జై నగర్ లోని పార్కు క్లీనింగ్ మరియు అభివృద్ధి , సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్ సమస్యలు తెలుసుకున్న మల్కాజ్గిరిఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీనివాస్ యాదవ్, తుల్జా సింగ్, జలమండలి మేనేజర్ మల్లికార్జున్, నవీన్, ఇంజనీర్ సుష్మ శ్రీ, హార్టికల్చర్ రమేష్,



స్ట్రీట్ లైట్ ఎలక్ట్రికల్ ఏఈ వెంకటేష్, శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు టిఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు,రావుల అంజయ్య, మధుసూదన్ రెడ్డి, శోభ, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ చౌదరిని కలిసిన మధుసూదన్ రెడ్డి



కూసుమంచి వాస్తవ తెలంగాణ జనవరి 23 :ఈ రోజు గాంధీ భవన్ లో ఏఐసీసీ కార్యదర్శి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ రోహిత్ చౌదరి గారిని మరియు ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీ ఖాన్ గార్లను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి దాశాబ్దల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేసి సముచిత స్థానం కల్పించాలని కోరిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ములుకూరి మధుసూదన్ రెడ్డి

# జిల్లాను అన్ని శాఖల సమన్వయంతో మరింత అభివృద్ధికి కృషి చేయాలి

మేడ్చల్ %--%మల్కాజిగిరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి, కలెక్టర్ గౌతమ్,మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా రాష్ట్ర రాజధాని హైదరాబాద్కు దగ్గరగా ఉండటం వల్ల ఎంతో అభివృద్ధి చెందిందని... మరింత అభివృద్ధి జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా పరిషత్ ఛైర్మన్ మలిపెద్ది శరత్చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉందన్నారు. అధికారుల కృషి, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు. జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు ఇదే తరహాలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, జిల్లా ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ,లు చేపడుతున్న కార్యక్రమాలు, వివిధ అంశాలపై సంబంధిత అధికారులు సమావేశంలో ప్రజాప్రతినిధులకు స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు సమాధానాలిచ్చి... అందుకు సంబంధించి పూర్తి వివరాలను తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని వాటిని ప్రజలకు చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఇతర సభ్యులు కొన్ని సమస్యలను లేవనెత్తగా కలెక్టర్ గౌతమ్ వారికి అవసరమైన వివరాలు, సమాచారాన్ని, వారికీ తెలిపినారు . అలాగే ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే త్వరితగతిన పరిష్కరిస్తానని సమావేశంలో సానుకూలంగా తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా అందరి సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని.. రాబోయే రోజుల్లో కూడా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గౌతమ్ సమావేశంలో వివరించారు. జిల్లాలో అధికారులు ఎంతో బాగా తమ విధులు నిర్వహిస్తున్నారని ఇదే స్ఫూర్తితో మరింత బాగా పని చేయాలన్నారు. అలాగే జిల్లాలో గ్రామపంచాయతీల్లో ఆయా బిల్లుల వసూళ్ళు




సక్రమంగా జరగడంలేదని ఈ విషయంలో అవసరమైన సమీక్ష సమావేశాలు నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ గౌతమ్ వివరించారు. వీటికి సంబంధించి ఇబ్బందులను వెంటనే పరిష్కరిస్తామన్నారు. దీంతో పాటు ట్యాక్సులు తప్పకుండా వసూలు చేయాలని... ట్యాక్సులు సరిగ్గా వసూలు చేసినట్లయితేనే అభివృద్ధి పనులు చేసుకునేందుకు ఆస్కారముంటుందని ఈవిషయాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకోవాలని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలోని డబుల్ బెడ్రూమ్లకు సంబంధించి ప్రభుత్వ పాలసీ ప్రకారం ఉందని... ఈ విషయంలో ప్రభుత్వానికి అవసరమైన నివేదికలు అందచేస్తామని వారి సూచనల మేరకు నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న వాటిలో చాలా వరకు అలాట్మెంట్ జరిగిందని.. వాటిలో తప్పులున్నాయని తెలిపారని ఈ విషయంలో ఎక్కడైనా తప్పులు ఉన్నాయా ? లేదా ? అనే వివరాలను తెలుసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గౌతమ్ సమావేశంలో స్పష్టం చేశారు. అలాగే ఇంకా నిర్మాణం పూర్తి కాని వాటిని పూర్తి చేసి అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ బెస్త వెంకటేశ్, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా శాఖ అధికారులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ ను సన్మానించిన ప్రజాప్రతినిధులు, మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా పరిషత్ సర్వసభ్య మొట్టమొదటిసారిగా హాజరైన జిల్లా కలెక్టర్ గౌతమ్ను జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ వెంకటేశ్, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు,ఎంపీపీలు, శాలువ, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు వారికిఇష్టమున్న రంగంలో రాణించాలి

**నారాయణ పాఠశాలల ఏజీఎం లిహేమాంబార్**

ఆర్కే పురం నారాయణ పాఠశాలలో ఘనంగా మాస్టర్ చెఫ్ పోటీలు

ఎల్బీనగర్ జనవరి 23 వాస్తవ తెలంగాణ న్యూస్:ఎల్బీనగర్, జనవరి 23 : విద్యార్థులు విద్యతో పాటు పలు రంగాల్లో నైపుణ్యం సాధించే దిశలో ముందుకు సాగుతూ తమకు ఇష్టం ఉన్న రంగంలో రాణించాలి అని నారాయణ పాఠశాల ఏజీఎం హేమాంబార్ అన్నారు. ఆర్కే పురం నారాయణ పాఠశాల బ్రాంచీలో మంగళవారం రోజు విద్యార్థులకు మాస్టర్ చెఫ్ పోటీలు నిర్వహించారు. తమ ఇండ్ల నుండి తీసుకొచ్చిన వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన హిమాంబార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణ అలవర్చుకొని ఇష్టమున్న రంగంలో రాణించాలని సూచించారు. విద్యార్థులు విద్యతోపాటు సమాజ సేవ తదితర అలవర్చుకోవాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ నీరజ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బయట తీసుకునే వంటకాల్లో మసాలాలు రుచికోసం వేసే పౌడర్ల ద్వారా అనేక మంది చిన్నారులు పెద్దలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే జంక్ ఫుడ్ ను దూరంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



హేమాంబార్ తో పాటు ఆర్ఐ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ నీరజ, ఏవో రమేష్, ఏడి మహేష్, వైస్ ప్రిన్సిపల్స్ స్వర్ణలత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# నారాలోకేష్ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసే శుభకాంక్షలు తెలియజేసిన నరేంద్ర వర్మ

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ నారాలోకేష్ జన్మదినం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆద్వర్యం లో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి నారాలోకేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ నారాలోకేష్ భవిష్యత్తులో ముందు ముందు ఇలాంటి జన్మదినాలు మరిన్ని జరుపుకోవాలని భవిష్యత్తులో రాజకీయంపరంగా మేము మా నాయకులు మా కార్యకర్తలు అందరం కలిసి నారా లోకేష్ ని ముఖ్యమంత్రిగా చూడాలని మా అందరి ఆకాంక్ష. తెలుగుదేశం పార్టీ అత్యున్నత స్థాయికి తీసుకెళుతున్న నారా లోకేష్ తెలుగు ప్రజలందరూ ఆయనకు రుణపడి ఉంటారు



# ఆలూరు లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి జరుపుకున్న ప్రభుత్వ 2వ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు.

ఆలూరు జనవరి 23 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత 2 పాఠశాల యందు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రాధా బాయ్ అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయులు ఆలూరు నియోజకవర్గం క్రీడా సమన్వయ కర్త కవిరాజ్, పి. డి లు వీరేష్, రామంజి, చిన్నబాబు, చెన్న బసవ, భాస్కర్, హరికృష్ణ, ఎలిజిబెత్, సరోజ, ఈరన్న తదితరులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన128వ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రాధాబాయి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమరయోధుడు బ్రిటిష్ వారిని గడగడలాడించి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించుటలో ఆయన చేసిన సేవలు మరువరానివి అన్నారు. అదేవిధంగా మీరు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛనిస్తాను అన్న స్వాతంత్ర సమరయోధుడు



నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒక్కడే అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :1943లోనే సింగపూర్ లో స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ధీశాలి నేతాజీ సుభాష్ చంద్రబోస్.ఆనాడు ఆయన భారత సైన్యాన్ని కూడా నిర్మాణం చేశారు.దేశ విదేశాల మద్దతు కూడగట్టి భరతమాత దాస్య విముక్తికి పోరాటం చేశారు. ఆయన అనేక దేశాలు సందర్శించి, వారి మద్దతుతో దేశ స్వాతంత్రం కోసం అహర్నిశలు పాటుపడ్డారు. బ్రిటిష్ వారి కళ్ళుగప్పి ప్రపంచమంతటా పర్యటించి, భారతీయులకు మద్దతు కూడగట్టారు.మొత్తం 11 సార్లు జైలు శిక్ష అనుభవించారు. జైహింద్ నినాదాన్ని జాతికి అందించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన



విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, న్యాయ వాది జమ్మద్ బాషా,నర్రా సాంబు,హైమారావు,సురేష్ తదితరులుపాల్గొన్నారు.

# డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో మొలగవల్లి ప్రభుత్వ వైద్యశాలలో విధులకు వైద్యుల గైరు హాజరు పై విచారణ.

ఆలూరు జనవరి 23 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు అందుబాటులో లేకుండా రోగులను నిర్లక్ష్యం చేస్తూ వారి ప్రాణాలు పోవుటకు డాక్టర్లు బాధ్యులవుతున్నారని ఆరోపణ చేస్తూ సిపిఐ నాయకులు కలెక్టర్ సృజన కు స్పందనలో వినతి పత్రం సమర్పించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణపై విచారణ జరుపుటకు కలెక్టర్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ సత్యవతి,డాక్టర్ మురళి లకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం రోజు వారు మొలగవల్లి ప్రభుత్వ వైద్యశాలలో ఫిర్యాదుదారుల ఆధ్వర్యంలో విచారణ జరిపారు.మొలగవల్లి డాక్టర్ శాంతి పై చర్యలు చేపట్టాలని విధులకు హాజరు కావడంలేదని 24 గంటలు విధులు చేయడం లేదని ప్రజలు విచారణ అధికారుల కు పిర్యాదు చేశారు.వారి విచారణలో డాక్టర్ శాంతి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, రాకున్నా వచ్చినట్టు అటెండెన్స్ వేసుకుందని విచారణలో తేలడంతో నివేదిక తయారు చేసి విజయవాడకు పంపుతామని విచారణ చేపట్టిన డిఎం అండ్ హెచ్ ఓ సత్యవతి, డాక్టర్ మురళి గ్రామప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భూపేష్ సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.





# ఆలూరులో నారా లోకేష్41వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న వైకుంఠం జ్యోతి శివప్రసాద్.

ఆలూరు జనవరి 23 వాస్తవ తెలంగాణ న్యూస్:- మంగళవారంరోజు ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని యువ నాయకులు, పసుపు జెండా అభ్యున్నతి ద్యేయంగా భావితరాల భవిష్యత్తు బాసటగా ప్రతి కార్యకర్తకు అండ దండగ నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు నారా లోకేష్ 41 వ జన్మదిన సందర్భంగా ఆలూరు టిడిపి మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివ ప్రసాద్,వైకుంఠం జ్యోతి అధ్వర్యంలో మంగళవారంరోజు ఆలూరు పట్టణం లోని శ్రీ శ్రీ సుంకలమ్మ అవ్వ దేవాలయం నందు, శ్రీ శ్రీ సాయిబాబా దేవాలయం నందు నారలోకేశ్ కు వారి కుటుంబ సభ్యుల పేరుమీద ప్రత్యేకమైన పూజలు నిర్వహించి నారా లోకేష్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ సుంకులమ్మ దేవాలయం నుండి ఆలూరు ప్రధాన కూడలి గుండా బారి ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి శ్రీ శ్రీ సాయి బాబా దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలి చేరుకొని అక్కడ కేక్ కట్ చేసి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగురువేస్తామని ఈ విజయాన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. అదేవిధంగా







తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండేవిధంగా నారా చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028